# జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు



హైదరాబాద్ పెన్ పవర్: ఎంతో కాలంగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తోన్న వారికి సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. కొత్త రేషన్ కార్డుల జారీపై ఆయన కీలక ప్రకటన చేశారు. 2025, జనవరి 26వ తేదీ నుండి రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రకటించారు. రేషన్ కార్డులు లేని వారందరికి కొత్త కార్డులు జారీ చేస్తామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం -4 లో

10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

ఆదివారం | 5 జనవరి 2025 | పేజీలు 8

# నాడు అప్పులతో మొదలై..! నేడు అప్పులతోనే ముగిసింది..!




## కార్పొరేషన్ రూ.33 కోట్ల అప్పులతో ప్రారంభం..! చివరి కౌన్సిల్ వరకూ రూ.33 కోట్లు అప్పులు..

- నిజాంపేట్ కార్పొరేషన్ చివరి కౌన్సిల్ సమావేశంపై ఆకుల సతీష్ ఆధ్వర్యంలో కౌంటర్..
- అప్పుల్లో కూరుకుపోయిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్..! అభివృద్ధి కూడా శూన్యం..
- ఏళ్ళు గడిచినా తీరని అప్పుల తిప్పలు.. నడిమిట్ల కార్పొరేషన్ సంపాదన ఎక్కడ పాయే..!
- అక్రమ కట్టడాలపై సిఫార్సుల రూపంలో నేతల ఖజానకు మున్సిపల్ నిధులు..?
- "మేయర్ భర్త, స్థానిక ఎమ్మెల్యే" కార్పొరేషన్‌ని కమిషన్‌లకి అడ్డాగా మార్చి దివాలా..!
- దాదాపు రూ.5 వందల కోట్లు, గత ఐదేళ్ళలో,ఐదు బడ్జెట్లు ప్రవేశపెట్టిన కార్పొరేషన్..
- కనీసం ప్రజల అవసరాలు కూడా తీర్చలేక పోయారని పాలకులపై ధ్వజమెత్తిన ఆకుల సతీష్..



నిజాంపేట్ కార్పొరేషన్‌లో అప్పులపై ఆకుల సతీష్ ప్రెస్‌మీట్..



-2లో

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

-4 లో

# ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

## రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



- సంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి నిధులు మంజూరు
- క్యాబినెట్ సమావేశంలో రైతన్నలకు శుభవార్త
- కూసుమంచి మండలంలో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేసిన మంత్రి పొంగులేటి
- ఖమ్మం ఎంపీ రఘు రాం రెడ్డి

-3 లో

## వెనక్కి వెళితే కేసీఆర్ కుటుంబం వెయ్యేళ్లు

# జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుంది!

- మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు రేవంత్ రెడ్డి సమాధానం
- కేబినెట్ భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన సీఎం
- ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని బట్టి రైతులకు రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడి



హైదరాబాద్ పెన్ పవర్:గతంలో ఏం జరిగిందనే విషయంపై వెనక్కి వెళితే కేసీఆర్ కుటుంబం వెయ్యి సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈరోజు సచివాలయంలో తెలంగాణ కేబినెట్ సమావేశం జరిగింది. మూడు గంటల పాటు జరిగిన సమావేశంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ మీడియా ప్రతినిధి -4 లో

# నాడు అప్పులతో మొదలై..! నేడు అప్పులతోనే ముగిసింది..!




**కార్పోరేషన్ రూ.33 కోట్ల అప్పులతో ప్రారంభం..! చివరి కౌన్సిల్ వరకూ రూ.33 కోట్లు అప్పులు..**



నిజాంపేట్ కార్పోరేషన్‌లో అప్పులపై ఆకుల సతీష్ ప్రెస్‌మీట్..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 4:** కార్పొరేషన్‌ను కొల్లగొట్టే విధంగా కౌన్సిల్ తీర్మానాలు ఉన్నాయని..! ఐదేళ్ళ క్రితం అప్పులతో ఆవిర్భావం చెందిన కార్పొరేషన్.. చివరి కౌన్సిల్ వరకూ అప్పులతోనే ముగిసిందని ఆకుల సతీష్ ఆరోపించారు.. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో చివరి కౌన్సిల్ సమావేశంపై ఆకుల సతీష్ ఆధ్వర్యంలో కౌంటర్‌గా పత్రికా సమావేశం నిర్వహించారు.. నిజాంపేట్ కార్పొరేషన్ గత ఐదు సంవత్సరాలుగా రూ.33 కోట్ల అప్పుతో ప్రారంభమైనప్పటికీ.. మున్సిపల్ కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి గోపి ఉన్నప్పుడు,కార్పొరేషన్ మిగులు బడ్జెట్‌లో ఉందని అన్నారు.. కార్పొరేషన్ వ్యవహారంలో మేయర్ భర్త, స్థానిక ఎమ్మెల్యే కలిసి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను..! కమిషన్‌లకి అడ్డాగా మలుచుకొని దివాలా తీయించారని సతీష్ ఆరోపించారు.. ప్రస్తుతం చివరి కౌన్సిల్ వరకు రూ.33 కోట్ల పైచిలుకు అప్పుల్లో కూరుకు పోవడం బాధాకరం అన్నారు.. చివరికి కార్పొరేషన్ సంబంధించిన చివరి కౌన్సిల్ మీటింగ్ శనివారం నిర్వహించడం..! సంబంధిత కౌన్సిల్‌లో 52 తీర్మానాలు, ఆరు అనుబంధ తీర్మానాలు, చేయడం జరిగిందని..! కార్పొరేషన్ చివరి కౌన్సిల్ మీటింగ్ అయినా..! ప్రజా మౌలిక వసతులు,సరైన నిధుల వినియోగంపై ఎలాంటి శ్రద్ధ పెట్టకుండా..! అప్పులు తీసుకొచ్చి కార్పొరేషన్‌లో కమిషన్‌లకు, కాంట్రాక్ట్ వర్కర్లకు చెల్లించడం..! అవసరం లేక పోయినా వాహనాల కొనుగోళ్ళ కోసం కోట్లాది రూపాయలు తీర్మానంలో పెట్టడంపై ఆకుల సతీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు..

- నిజాంపేట్ కార్పోరేషన్ చివరి కౌన్సిల్ సమావేశంపై ఆకుల సతీష్ ఆధ్వర్యంలో కౌంటర్..
- అప్పుల్లో కూరుకుపోయిన నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్..! అభివృద్ధి కూడా శూన్యం..
- ఏళ్ళు గడిచినా తీరని అప్పుల తిప్పలు.. నడిమిట్ల కార్పోరేషన్ సంపాదన ఎక్కడ పాయే..!
- అక్రమ కట్టడాలపై సిఫార్సుల రూపంలో నేతల ఖజానకు మున్సిపల్ నిధులు..?
- "మేయర్ భర్త, స్థానిక ఎమ్మెల్యే" కార్పొరేషన్‌ని కమిషన్‌లకి అడ్డాగా మార్చి దివాలా..!
- దాదాపు రూ.5 వందల కోట్లు, గత ఐదేళ్ళలో,ఐదు బడ్జెట్‌లు ప్రవేశపెట్టిని కార్పోరేషన్..
- కనీసం ప్రజల అవసరాలు కూడా తీర్చలేక పోయారని పాలకులపై ధ్వజమెత్తిన ఆకుల సతీష్..

## అభివృద్ధి పక్కనపెట్టి.. అవసరం లెరని వాహనాల కొనుగోళ్ళు..

నిజాంపేట్ కార్పొరేషన్‌లో అవసరంలేని పోస్టలను క్రియేట్ చేసి ఇంజనీరింగ్ విభాగంలో ఎస్సీ, డిఈలు అవసరం లేకున్నా, లక్షలాది రూపాయలు అప్పులు చేస్తున్నారని సతీష్ ఆరోపించారు.. ప్రభుత్వ యుఎల్‌సి భూమి ప్రైవేట్ వ్యక్తులకు లీజు ఇవ్వడం, ఉన్నికృష్ణ పార్క్ గోడ కూల్చివేత, అవసరం లేకున్నా నూతన వాహనాల కొనుగోలు వంటి ప్రజా వ్యతిరేక తీర్మానాలు వల్ల భవిష్యత్తులో ప్రజల మౌలిక వసతులకు నిధుల కొరత సృష్టించి అప్పుల ఊబిలోకి నెట్టారని అన్నారు.. ప్రజాప్రతినిధులు కమిషన్‌ల రూపంలో దోచుకోవడం కోసమేనని స్పష్టమవుతుందని ఆరోపించారు.. కార్పొరేషన్ మొదలైనప్పుడే రూ.33 కోట్ల అప్పులతో ప్రారంభమై కార్పొరేషన్ పదవీకాలం పూర్తి చేసుకునే నాటికి రుఇ.33 కోట్ల పైచిలుకు అప్పులతో మగిలిందని సతీష్ పేర్కొన్నారుబ..





## రూ.500 కోట్ల బడ్జెట్‌లో.. ప్రజల అవసరాలు తీర్చలేక పోయారు..

నిజాంపేట్ కార్పోరేషన్ ఏర్పడిన నాటినుండి, గత ఐదేళ్ళలో, 5 బడ్జెట్‌లకు గాను, దాదాపు 500 కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన్నప్పటికీ..! ప్రజల కనీస అవసరాలు తీర్చలేకపోవడం విశేషం..మరోవైపు అవినీతి, అక్రమ నిర్మాణాలను పెంచి పోషించారని సతీష్ ప్రెస్‌మీట్‌లో విమర్శించారు. నిజాంపేట్ కార్పొరేషన్‌కి రిజిస్ట్రేషన్ చార్జెస్ కింద 169 కోట్లు శాంక్షన్ అవ్వడం జరిగిందని..! కనీసం ఆ నిధులు అయినా ప్రజా అవసరాలకు వినియోగించలేదని అన్నారు.. కమిషన్‌లకు తావులేకుండా, మౌలిక వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.. గత ఐదు సంవత్సరాల్లో ఐదు బడ్జెట్లలో జరిగిన అవినీతిని అక్రమాలను అతి త్వరలోనే ప్రజల ముందు పూర్తి ఆధారంతో పెట్టడమే గాక..! విజిలెన్స్‌కు ఫిర్యాదు చేసి దోషులపై చర్యలు తీసుకునే విధంగా..! తమవంతు ప్రయత్నం చేస్తామని ఆకుల సతీష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ కుమార్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

## రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి







- సంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి నిధులు మంజూరు
- క్యాబినెట్ సమావేశంలో రైతన్నలకు శుభవార్త
- కూసుమంచి మండలంలో పర్యటించి రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేసిన మంత్రి పొంగులేటి
- ఖమ్మం ఎంపీ రఘు రాం రెడ్డి



**ఖమ్మం, పెన్ పవర్ జనవరి 4:** రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

శనివారం మంత్రి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి కూసుమంచి, నేలకొండపల్లి మండల లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేశారు. ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులు 15 లక్షలతో కూసుమంచి మండలం లోక్యా తండా గ్రామంలో చేపట్టిన సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, కోక్యతండా గ్రామంలో 20 లక్షలతో, లింగారం తండాలో 19 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు.

అనంతరం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో నేలకొండపల్లి మండలానికి చెందిన మొత్తం 42మంది లబ్ధిదారులకు 16 లక్షల ఒక వేయి ఐదు వందలు, కూసుమంచి మండలానికి చెందిన మొత్తం 64 మంది లబ్ధిదారులకు 18 లక్షల 80 వేల 500 రూపాయలు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,నూతన సంవత్సరంలో పేదలు కుటుంబంతో సంతోషంగా,ఆరోగ్యంగా ఉండే విధంగా భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మార్పు కావాలని పేదలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని అన్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల మంది ఇండ్లు కావాలని దరఖాస్తు చేశారని, ఇప్పటి వరకు 64 లక్షల దరఖాస్తుల సర్వే ఈ యాప్ ద్వారా పూర్తి చేసామని, మిగిలిన దరఖాస్తుల సర్వే మరో నాలుగు రోజులలో పూర్తి చేస్తామని అన్నారు.

గతంలో వివిధ దశలలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా సంక్రాంతి లోపు పంపిణీ చేస్తామని, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని అన్నారు. గ్రామాల్లో త్రాగునీటి సరఫరాకు అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

రైతులు, యువకులు, మహిళల సంక్షేమం కోసం ఇందిరమ్మ రాజ్యం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. క్యాబినెట్ సమావేశంలో రైతన్నలకు శుభవార్త ఉంటుందని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత,ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు,పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత,కూసుమంచి ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి,ఇంచార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ,ప్రజా ప్రతినిదులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరా మహిళా శక్తి టీస్టాల్ ప్రారంభం

## రాష్ట్ర మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి

## ఎంపీ రామసహాయం రఘు రాం రెడ్డి

**ఖమ్మం పెన్ పవర్ జనవరి 4 :** ఏరా చెల్లమ్మ... నీదేనా రా షాప్... ఏం రెడీ చేసావ్.... టీ చేశావా....ఇవ్వు ... వాహ్ భలే ఉంది రా చాయ్ అంటూ కితాబు.

ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో టీ స్టాల్ ఏర్పాటు చేసిన మహిళను అభినందించిన తెలంగాణ రెవెన్యూ ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన ఆ టీ స్టాల్ ను శనివారం మంత్రి పొంగులేటి, ఎంపీ రామసహాయం రఘు రాం రెడ్డి తో కలిసి ప్రారంభించారు. మహిళలు స్వశక్తి తో ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పేరుతో రుణాలు ఇప్పించి ప్రోత్సహిస్తుందని తెలిపారు.



# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు









- రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్
- రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి
- జిల్లా హెడ్ క్వార్టర్ లో రోడ్డు భద్రతా ప్రమాణాలపై భారీ ర్యాలీ

**ఖమ్మం, పెన్ పవర్ జనవరి 4:** రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహనపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేం దుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని,ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు.శనివారం మంత్రి, హైదరాబాద్ నుంచి రోడ్లు, భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత ప్రతి జిల్లా, మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు.రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ,రోడ్డు భవనాలు,పం చాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని,రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలల్లో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు, ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ, జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్ర మాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 75 శాతం డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించాలని అన్నారు.రోడ్లపై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దీనిపై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్డు సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో నెల రోజుల క్రితం రోడ్డు భద్రత ప్రమాణాలపై సమావేశం నిర్వహించి కార్యాచరణ ప్రారంభించామని అన్నారు. జిల్లాలో ఉన్న స్కూల్ క్రాసింగ్ మొత్తం మ్యాప్ చేసుకున్నామని, పిల్లలు రోడ్డు క్రాస్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి టీచర్లకు, పాఠశాలలకు మార్గదర్శకాలు జారీ చేశామని అన్నారు.జిల్లాలోని ఆటో డ్రైవర్ లకు హెల్త్ క్యాంప్ నిర్వహించామని, రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించామని అన్నారు. షాపింగ్ మాల్స్ లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై ప్రచారం చేస్తున్నామని అన్నారు. నూతన నిర్మాణాలకు పార్కింగ్ లేనిది అనుమతి ఇవ్వడం లేదని, షాపింగ్ మాల్స్ లో సెల్లార్లు మాత్రమే పార్కింగ్ చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. జాతీయ రహదారులలో స్పీడ్ లిమిట్ బోర్డులు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం-2025 కు సంబంధించిన గోడప్రతిని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ వీడియో సమావేశంలో అదనపు డిసిపి నరేష్ కుమార్, జిల్లా రవాణాధికారి వెంకటర మణ, ఆర్ అండ్ బి ఎస్.ఈ. ఎం.బి. హేమలత, ఎన్.హెచ్. ఈఈ యుగంధర్,ఆర్డీఓ జి. నరసింహారావు,ఆర్ అండ్ బి ఈ.ఈ. తానేశ్వర్, నేషనల్ హై వే అధికారిణి కె. దివ్య, మధిర మునిసిపల్ కమిషనర్ ఏ.సంపత్ కుమార్,సత్తుపల్లి, మధిర టి.పి.ఎస్. శ్రీనివాస్,అధికారులు పాల్గొన్నారు

### వెనక్కి వెళితే కేసీఆర్ కుటుంబం వెయ్యేళ్లు

## జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుంది!

- మొదటి పేజి తరువాయి

వేసిన ప్రశ్నకు సీఎం పైవిధం గా స్పందించారు. గతంలో ఏం జరిగిందనే విషయాలను పక్కన పెట్టి... భవిష్యత్తులో అలాంటి తప్పులు జరగకుండా... నిజమైన రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ముందుకు ాగుతోందన్నారు.ఎన్నికలకు ముందు ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని చెప్పారు కదా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా... ప్రస్తుత వెసులుబాటు, ఆర్థిక పరిస్థితిని బట్టి రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. అయినా గతంలో ఉన్న రూ.10 వేల నుంచి రూ.12 వేలకు పెంచినట్లు చెప్పారు.

## రాజశేఖర్ రెడ్డి తర్వాత ఆ ఘనత సీఎం రేవంత్‌దే: మంత్రి సీతక్క

**హైదరాబాద్ పెన్ పవర్:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో సుమారు 35 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమా లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు మంత్రి సీతక్క.ఈ క్రమంలో మహిళా సంఘాలకు 80 కోట్ల రూపా యల చెక్కులను అందజేసిన సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలని కృషి చేస్తున్నారని.. రాజశేఖర్ రెడ్డి తర్వాత మహిళల అభ్యున్నతికి ఆలోచిస్తున్న ఘనత మన సీఎం రేవంత్ దే అని అన్నారు.మహిళా సంఘాలకు 19 రకాల వ్యాపారాలు పెట్టామని... మహిళలు ఎదుగుతుంటే బీఆర్ఎస్ నాయకులు కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నారన్నారని మండిపడ్డారు. ఒక్క చీర ఇచ్చి వందల సార్లు చెప్పుకున్న ఘనత బీఆర్ఎస్ పార్టీదని అన్నారు. రైతులకు 21 వేల కోట్లు రుణ మాఫీ చేశామని... సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నామన్నారు సీతక్క.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని.. .గత ప్రభుత్వం లో గుట్టలకు, రోడ్లకు రైతు బందు ఇచ్చారని అన్నారు. ప్రభుత్వం పై 24 వేల కోట్లు భారం పడిందన్నారు సీతక్క. మహిళలు తలుచుకుంటే ఇంటినే కాదు, సమాజాన్ని, దేశాన్ని సైతం ఏలగలరన్నారు మంత్రి సీతక్క.

## జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు

- మొదటి పేజి తరువాయి

(జనవరి 4) రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ కేబినెట్ భేటీ అయ్యింది. ఈ సమావేశంలో రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. భేటీ ముగిసిన అనంతరం కేబినెట్ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగానే సీఎం రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డుల జారీపై ప్రకటన చేశారు. జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని వెల్లడించారు. కాగా, ప్రజా పాలనలో భాగంగా కొత్త రేషన్ కార్డుల కోసం ప్రభుత్వం ఇప్పటికే దరఖాస్తులు తీసుకున్న విషయం తెలిసిందే.

# మోడీ చేసే మోసాలకు భారతరత్న ఇవ్వాలి





- లక్ష కోట్ల అప్పు చేస్తున్న రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి
- ఖమ్మం సొంత జిల్లాను అభివృద్ధి చేసుకోలేని ముగ్గురు మంత్రులు ఉన్నారు
- వరద బాధితులకు ప్రభుత్వం చేసింది శూన్యం
- సీతారామ ప్రాజెక్టు ఊసే లేదు
- దోచుకోవడం దాచుకోవడమే సర్కార్ పని
- విలేకరుల సమావేశంలో డాక్టర్ కే ఏ పాల్

**ఖమ్మం, పెన్ పవర్ జనవరి 4:** దేశంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తామని అభివృద్ధిలో దూసుకు పోతామని ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి దేశ ప్రజలను మోసం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి భారతరత్న అవార్డు ఇవ్వాలని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కె ఏ పాల్ విమర్శించారు. ఖమ్మంలోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో శనివారం సర్పంచ్ లు, ఎంపీటీసీలు మేధావులతో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రజా ప్రతినిధులతో చర్చించి వారి అభిప్రాయాలను ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో కే ఏ పాల్ మాట్లాడుతూ.... దేశ ప్రధానిగా మోడీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో విఫలం అయ్యారని, నిరుద్యోగం నానాటికి పెరిగిపోతుందని, రైతాంగ సమస్యలు పరిష్కరించలేక , అంబానీ, ఆదానీ, బడా కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ ప్రజలను పట్టించుకోవటం మానేశారని దుయ్యబట్టారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు .బిజెపి ఆర్ఎస్ఎస్ వంటి శక్తుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పుల మయంగా మారిందని, యాడాదికి లక్షన్నర కోట్ల అప్పు చేస్తుందని, ప్రతినెల పదివేల కోట్లుకు పైగాఅప్పు చేస్తూ ప్రజల నెత్తిన భారం మోపుతున్నారని ఆరోపించారు. తమ్ముడు రేవంత్ రెడ్డి చేసే పాలన రాష్ట్రంలో అస్తవ్యస్తంగా తయారైందని, నిరుద్యోగులకు 15 వేలు కాదు కదా కనీసం 15 పైసలు కూడా ఇవ్వలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల పథకాలు అమలు చేయటంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని, తక్షణమే తన ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రాచలం నుంచి ఖమ్మం వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా అభివృద్ధి ఆనవాళ్లు లేవని, అందుకే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి లు తమ పదవులకు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాకు తక్షణమే పదివేల కోట్లు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 10 లక్షలు ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పిన ప్రభుత్వం కనీసం సీతారామ ప్రాజెక్టు ఊసే ఎత్తడం లేదని, రైతులకు సాగు నీరు అందించడంలో ఇట్లు రేవంత్ రెడ్డి అటు ఖమ్మం జిల్లా మంత్రులు వైఫల్యం చెందారని దుయ్యబట్టారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేయలేదని, కనీసం బాధితులను పరామర్శ కూడా నామమాత్రంగా ఓదార్చి చేతులు దులుపుకున్నారని, బాధ్యతలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేయడం ప్రజల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై చర్చించేందుకు సీఎం తో సహా 10మంది మంత్రులు వచ్చిన తను ఒక్కడినే ఒకవైపు చర్చల్లో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నానని అందుకు మీరు సిద్ధమా? అనే ఆయన సవాల్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకోవటం దాచుకోవడానికే పరిమితమైందని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే విధంగా ఉందని, అటువంటి వారికి భవిష్యత్తు ఉండదని అన్నారు. తులం బంగారం, లక్ష రూపాయల సహాయం చేస్తామని చెప్పి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు.

**100 రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తా:** రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీ ద్వారా గెలుపొందిన గ్రామాలలో వంద రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని డాక్టర్ కే ఏ పాల్ అన్నారు. ప్రజాశాంతి పార్టీ ద్వారా ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులను ఏకగ్రీవంగా చేసుకునే బాధ్యత తను తీసుకుంటానని, యువతీ యువకులు పెద్ద ఎత్తున తమ పార్టీని ఆదరించాలని వచ్చే ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో ఉండేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. గెలిచిన గ్రామాలలో వంద రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. విద్యా , వైద్యం, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, తాగునీరు, రోడ్లు ఇతర మౌలిక సదుపాయాలు వంద రోజుల్లో కల్పించి తీరుతామని సమావేశానికి వచ్చిన సర్పంచులకు భరోసాను ఇచ్చారు. ప్రజాశాంతి పార్టీలో ప్రజలు పెద్ద ఎత్తున చేరాలని ఆయన పిలుపునిచ్చారు.

# సీఎం రేసులో నేను, కవిత ఉన్నామని ప్రచారం చేస్తున్నారు: కేటీఆర్




**హైదరాబాద్ పెన్ పవర్:**ముఖ్యమంత్రి రేసులో కేటీఆర్, కవిత ఉన్నారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. తమ సీఎం అభ్యర్థి ఎప్పటికీ కేసీఆరేనని స్పష్టం చేశారు. కానీ కేటీఆర్, కవిత అంటూ ప్రచారం చేయడం సరికాదన్నారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... రానున్న రోజుల్లో రేవంత్ రెడ్డికి, ప్రభుత్వానికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. రాష్ట్రంలోని పరిణామాలను ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారన్నారు. ఈ-కార్ రేసింగ్ వ్యవహారంలో ఏసీబీ తన మీద నమోదు చేసిన కేసుపై న్యాయనిపుణులను సంప్రదిస్తున్నానని కేటీఆర్ అన్నారు. తనను ఎలాగైనా అరెస్ట్ చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని మండిపడ్డారు. న్యాయనిపుణుల సూచనల మేరకు ఈడీ ఎదుట విచారణకు హాజరవుతానని తెలిపారు. తనపై ఏసీబీ నమోదు చేసిన కేసులన్నీ తప్పుడు కేసులే అన్నారు. తనను ఎలాగైనా అరెస్ట్ చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. అరెస్టులకు, కేసులకు బీఆర్ఎస్ పార్టీ భయపడదన్నారు.

## కారు డోర్ తీసేటప్పుడు జాగ్రత్త: వీడియోను పోస్ట్ చేసిన సజ్జనార్




**హైదరాబాద్ పెన్ పవర్:**కారు డోర్ తీసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, లేదంటే ప్రమాదాలు జరుగుతాయంటూ టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను పోస్ట్ చేస్తూ... సూచన చేశారు. ఈ వీడియోలో ఓ వ్యక్తి కారు డోర్ తీయడంతో ఓ బైక్ ప్రమాదానికి గురవుతుంది. ప్రమాదం జరిగిన తర్వాత పట్టించుకోకుండానే ఆ కారును ముందుకు పోనిస్తారు. ఈ ఘటనపై సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు."ఏమిటీ నిర్లక్ష్యం... కనీస మానవత్వం కూడా లేదా!? నడిరోడ్డుపై వాహనాన్ని ఆపి... కారు డోర్ తెరవడమే తప్పు!! తమ నిర్లక్ష్యంతో ప్రమాదం జరిగిందనే సోయి లేకుండా... తమకేం పట్టనట్టు ఎలా ప్రవర్తించారో చూడండి. న్యూ ఇయర్ నాడు దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిందీ ప్రమాదం" అంటూ సజ్జనార్ రాసుకొచ్చారు. కారు డోర్ తీసేటప్పుడు జాగ్రత్త! వెనుక నుంచి వస్తున్న వాహనదారులను గుర్తించి కారు డోర్ తీయండని సూచించారు. తొందరంగా వెళ్లాలనే హడావుడిలో ఇలా అజాగ్రత్త, నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రమాదాలకు కారణం కావొద్దని సూచించారు.

## హైదరాబాద్‌లో ఈ బైక్ షోరూంలో భారీ అగ్ని ప్రమాదం



**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్‌లో మరో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి చంగిచర్ల రామకృష్ణ నగర్‌లోని ఓ ఎలక్ట్రిక్ బైక్ షోరూంలో దట్టమైన పొగతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. షోరూం నుండి మంటలు ఎగిసిపడటం గమనించిన స్థానికులు వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది ఉవ్వెత్తున ఎగిసిపడిన మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. ఫైరింజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఎలక్ట్రిక్ వెహికల్స్‌లోని లిథియం బ్యాటరీల వల్ల అగ్ని జ్వాలలు ఎగిసిపడటంతో మంటలను అదుపు చేసేందుకు ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. అగ్ని ప్రమాదం వల్ల ఆ ప్రాంతమంతా దట్టంగా పొగ అలుముకుంది. ఎలక్ట్రిక్ బైక్ షోరూంలో సంభవించిన భారీ అగ్ని ప్రమాదంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురి అయ్యారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు ఏంటనే దానిపై ఆరా తీస్తున్నారు. భారీగానే ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. అయితే, ఈ ప్రమాదంలో ఏమైనా ప్రాణ నష్టం జరిగిందా అన్న విషయం తెలియాల్సి ఉంది.

## ఒడిశా అడవుల్లో అరుదైన నల్ల చిరుత..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఒడిశా అడవుల్లో అత్యంత అరుదైన నల్ల చిరుత (బ్లాక్ పాంథర్) సంచరిస్తోందని అటవీ శాఖ అధికారులు తెలిపారు. నల్ల చిరుతలు ఒడిశా అడవుల్లో కేవలం మూడు ప్రాంతాల్లో మాత్రమే ఉన్నాయని వివరించారు. తాజాగా ఈ చిరుత నాయాగఢ్ జిల్లాలోని అటవీ ప్రాంతంలో కెమెరాకు చిక్కిందని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ప్రేమ్ కుమార్ ట్వీట్ చేశారు. సెంట్రల్ ఒడిశాలో అత్యంత అరుదుగా నల్ల చిరుతలు కనిపిస్తాయని చెప్పారు. జంతువుల కదలికలను, వాటి సంఖ్యను గుర్తించేందుకు అమర్చిన ట్రాప్ కెమెరాలో ఈ బ్లాక్ పాంథర్ కనిపించిందని, బిడ్డను నోట కరిచి తీసుకెళుతున్న దృశ్యాలు కెమెరాకు చిక్కాయని వివరించారు. తన ట్వీట్ కు వీడియోను కూడా జతచేశారు. దీంతో ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## హైదరాబాద్ లో దారుణం: అనారోగ్యంతో మరణించిన తల్లి.. తట్టుకోలేక ఉరేసుకున్న కొడుకు..




**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ లో దారుణం జరిగింది.. అనారోగ్య సమస్య కారణంగా తల్లి మరణించడంతో తట్టుకోలేక కొడుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన లాలాగూడ పోలీస్టేషన్ పరిధిలోని లాలాపేటలో చోటుచేసుకుంది ఈ ఘటన. శనివారం ( జనవరి 4, 2025 ) వెలుగులోకి వచ్చిన ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి.. లాలాపేటలోని వినోభానగర్ ప్రాంతానికి చెందిన లక్ష్మి(52) అభినయ్ (20) లు తల్లీకొడుకులు. వీరిద్దరు ఎనిమిది సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివాసముంటున్నారు. తల్లి కేన్సర్ పేషెంట్ కావడంతో ఆమె కుమారుడు అభినయ్ డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. తల్లి ఆనారోగ్యానికి మందుల ఖర్చుకు, కాలేజీ ఫీజుకై చేతికి దొరికిన పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.అయితే, శనివారం ( జనవరి 4, 2025 ) మధ్యాహ్నం సమయంలో ఇంట్లో నుంచి దుర్వాసన వస్తుండడంతో ఇంటి యజమాని బ్రహ్మాజీ సదరు ఇంటి తలుపులు ఎంత కొట్టినా ఎవ్వరూ కూడా తెరవకపోవడంతో స్థానిక లాలాగూడ పోలీసులకు సమాచారం అందించాడు బ్రహ్మాజీ. యజమాని ఫిర్యాదుతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు తలుపులు బద్దలుగొట్టి చూడగా.. హాల్లో అబినయ్ సీలింగ్ ఫ్యాన్ కు ఉరేసుకొని కనిపించాడు. లోపలికి వెళ్లి చూడగా బెడ్ రూమ్ లో తల్లి కూడా మరణించి ఉన్నట్లు గమనించారు పోలీసులు.

# నాంపల్లి కోర్టుకు వచ్చి పూచీకత్తు పత్రాలు సమర్పించిన అల్లు అర్జున్




**హైదరాబాద్ పెన్ పవర్:**సినీ నటుడు అల్లు అర్జున్ మధ్యాహ్నం నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. నాంపల్లి కోర్టులో బెయిల్ పూచీకత్తు పత్రాలను న్యాయమూర్తికి సమర్పించారు. ఆ తర్వాత అక్కడి నుంచి నేరుగా తన ఇంటికి వెళ్లారు. తన మామ చంద్రశేఖర్ రెడ్డితో కలిసి ఆయన నాంపల్లి కోర్టుకు వచ్చారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ ఏ11గా ఉన్నారు.గత నెలలో పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందారు. ఆమె కొడుకు తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్‌లోని కిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ కేసుకు సంబంధించి చిక్కడపల్లి పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారు.ఆ తర్వాత హైకోర్టు ఆయనకు నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. నిన్న నాంపల్లి కోర్టు షరతులతో కూడిన పూర్తిస్థాయి బెయిల్ ఇచ్చింది. రూ.50 వేల చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. సాక్షులను ప్రభావితం చేయవద్దని, కేసును ప్రభావితం చేసేలా వ్యాఖ్యలు చేయవద్దని షరతులు విధించింది. రెండు నెలల పాటు ప్రతి ఆదివారం చిక్కడపల్లి పోలీసుల ఎదుట వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశించింది. ఈ క్రమంలో ఈరోజు నాంపల్లి కోర్టుకు వచ్చిన అల్లు అర్జున్ పూచీకత్తు పత్రాలు సమర్పించారు.

# చెన్నూరులో మిషన్ భగీరథ ఫెయిల్: ఎమ్మెల్యే వివేక్



**హైదరాబాద్ పెన్ పవర్:**చెన్నూర్‌లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన మిషన్ భగీరథ ఫెయిల్ అయ్యిందని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ అన్నారు. నియోజకవర్గ ప్రజలకు మంచి నీరు అందించేందుకు రూ.100 కోట్లతో చెన్నూర్, క్యాతనపల్లి, మందమర్రి మున్సిపాలిటీల్లో అమృత్ పథకం పనులు జరుగుతున్నాయని తెలిపారు. చెన్నూర్ మున్సిపాలిటీలో దాదాపుగా 80 శాతం పనులు పూర్తి అయ్యాయని పేర్కొన్నారు. చెన్నూర్ నియోజక అభివృద్ధి కోసం 100 కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నాయని.. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నానని చెప్పారు. శనివారం (జనవరి 4) చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, శాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బందిని నియమించాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాను కోరానని.. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. మూరుమూల ప్రాంతమైన చెన్నూరు అభివృద్ధి కోసం ఎక్కువ నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశానన్నారు. చెన్నూరులో గత పాలకులు భూ దందాలు, ఇసుక దందాలు చేయడంతో ఎన్నికల్లో వారిని ఓడగొట్టి ప్రజలు నన్ను గెలిపించారని అన్నారు. నేను గెలిచాక అన్నీ ఇల్లీగల్ పనులు ఆపేశానని.. కానీ నన్ను బద్నాం చేయడానికి సోషల్ మీడియాలో కల్పిత వార్తలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను అవినీతికి చేయను.. నియోజకవర్గంలో ఎక్కడ ఇల్లీగల్ పనులు జరిగినా సహించనని తేల్చి చెప్పారు. అక్రమాలకు పాల్పడే వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సంక్రాంతి తర్వాత మన అందరికీ రైతు భరోసా నిధులు పడతాయని.. ఎవరైతే పంటలు పండిస్తున్నారో వారికి మాత్రమే మంజూరు అయ్యేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని గ్యారంటీలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తుందని చెప్పారు.

# కెసిఆర్, కెటిఆర్, జగదీష్‌రెడ్డి జైలుకు వెళ్లకతప్పదు

**కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్ పెన్ పవర్:**కాంగ్రెస్ ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రులు కెటిఆర్, జగదీష్‌రెడ్డి జైలుకు వెళ్లకతప్పదని జోస్యం చెప్పారు. ఈ ముగ్గురు విషయంలో సిఎం రేవంత్ రెడ్డి ఉదారంగ వ్యవహరిస్తున్నారన్నారన్నారు.

శనివారం రాజగోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తానైతే వీళ్లను ఎప్పుడో జైలులో వేసేవాడినని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం లేదని, బిఆర్ఎస్ నేతలు రాష్ట్రాన్ని దోపిడీ చేశారని విమర్శలు గుప్పించారు. మాజీ మంత్రి కెటిఆర్ దిగజారిట్లాడుతున్నారని రాజగోపాల్‌రెడ్డి దుయ్యబట్టారు.

## నాలుకతో ఒక్క నిమిషంలో 57 ఫ్యాన్ బ్లేడ్లను ఆపి...

# గిన్నిస్ బుక్ లో ఎక్కిన తెలంగాణ వ్యక్తి!

- గిన్నిస్ వరల్డ్ రికార్డుకెక్కిన సూర్యాపేట వాసి క్రాంతి కుమార్
- మనోడి సాహసోపేత ప్రదర్శన తాలూకు వీడియోను షేర్ చేసిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ
- వీడియోపై తమదైన శైలిలో స్పందిస్తున్న నెటిజన్లు






హైదరాబాద్ పెన్ పవర్:అసాధ్యం అనుకునే పనిని సుసాధ్యం చేస్తూ, అందులోనూ తక్కువ సమయంలో అలాంటి పనులు చేసే వారికే గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కుతుంది. తాజాగా తెలంగాణకు చెందిన క్రాంతి కుమార్ పనికెర అనే వ్యక్తి కూడా ఒక సాహసోపేత పనితో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ కెక్కాడు. సూర్యాపేట వాసి క్రాంతి కుమార్ ఒక్క నిమిషంలో 57 ఎలక్ట్రిక్ ఫ్యాన్ బ్లేడ్‌లను నాలుకతో ఆపేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించాడు.
మనోడి ఈ సాహసోపేత ప్రదర్శన తాలూకు వీడియోను గిన్నిస్ బుక్ తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా పంచుకుంది. వీడియోలో వేగంగా తిరుగుతున్న ఫ్యాన్ బ్లేడ్లను క్రాంతి కుమార్ తన నాలుకతో ఆపడం కనిపించింది. కొన్ని ఫ్యాన్లను ఆపిన తర్వాత అతని నాలుకకు గాయమై రక్తం కారడం కూడా వీడియోలో ఉంది. అయినా అతడు వెనుకడుగు వేయకుండా అలాగే ముందుకు సాగాడు. చివరికి ఒక్క నిమిషంలో 57 ఎలక్ట్రిక్ ఫ్యాన్ బ్లేడ్‌లను నాలుకతో ఆపి వరల్డ్ రికార్డు సృష్టించాడు. దీంతో క్రాంతి కుమార్ కు గిన్నిస్ వరల్డ్ రికార్డు సంస్థ సర్టిఫికెట్ అందజేసింది. "57 ఎలక్ట్రిక్ ఫ్యాన్ బ్లేడ్‌లు క్రాంతి కుమార్ ఒక్క నిమిషంలో నాలుకను ఉపయోగించి ఆపేశారు" అని గిన్నిస్ బుక్ రాసుకొచ్చింది. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు తమదైనశైలిలో స్పందిస్తున్నారు.

# ట్రంప్ కు శిక్ష తప్పదు.. కానీ జైలుకు వెళ్లే పరిస్థితి రాదు.. అదెలాగంటే!





హైదరాబాద్ పెన్ పవర్:అమెరికా అధ్యక్షుడిగా ఈ నెల 20న డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అయితే, హష్ మనీ కేసులో ట్రంప్ ను న్యూయార్క్ కోర్టు ఇప్పటికే దోషిగా తేల్చింది. ఈ కేసులో ట్రంప్ కు ఈ నెల 10 న శిక్ష ఖరారు చేస్తామని న్యూయార్క్ జడ్జి జస్టిస్ హవాన్ మర్చన్ పేర్కొన్నారు. దోషిగా తేలిన ట్రంప్ కు శిక్ష విధించడం తప్పదని చెబుతూనే ఆయన జైలుకు వెళ్లే అవసరం మాత్రం లేదని జస్టిస్ హవాన్ పేర్కొన్నారు. ఎలాంటి జరిమానా చెల్లించాల్సిన అవసరం కూడా లేదని, ట్రంప్ కు అన్ కండిషనల్ డిశ్చార్జ్ అమలు చేస్తానని స్పష్టం చేశారు. ఈ నెల 10వ తేదీన హష్ మనీ కేసులో తుది తీర్పు వెలువరిస్తామని, ఆ రోజు వ్యక్తిగతంగానైనా లేక వర్చువల్ గా నైనా ట్రంప్ కోర్టుకు హాజరుకావొచ్చని తెలిపారు. ఒకవేళ ట్రంప్ కు శిక్ష ఖరారైతే.. దోషిగా తేలి శిక్ష ఖరారైన తొలి అధ్యక్షుడిగా ట్రంప్ నిలుస్తారు.
హష్ మనీ కేసులో నుంచి ట్రంప్ ను తప్పించేందుకు ఆయన లాయర్లు విశ్వప్రయత్నం చేశారు. ట్రంప్ పై ఆరోపణలను కొట్టివేయాలంటూ కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ప్రెసిడెంట్ హోదాలో ట్రంప్ కు ఈ కేసు నుంచి రక్షణ లభిస్తుందని వాదించారు. అయితే, ట్రంప్ లాయర్ల వాదనలను న్యూయార్క్ జ్యూరీ తోసిపుచ్చింది. ప్రెసిడెంట్ హోదాలో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించి మాత్రమే రక్షణ ఉంటుందని, వ్యక్తిగతమైన కేసులకు అలాంటి మినహాయింపులు ఏవీ లేవని జ్యూరీ స్పష్టం చేసింది. హష్ మనీ కేసులో ట్రంప్ దోషిగా నిర్ధారణ కావడంతో శిక్ష విధించడం తప్పదని పేర్కొంది. ఈమేరకు జస్టిస్ హవాన్ మర్చన్ 18 పేజీల తుది తీర్పును ఈ నెల 10న వెలువరిస్తామని చెప్పారు.

**హష్ మనీ కేసు..**

డొనాల్డ్ ట్రంప్ ప్రముఖ పోర్న్ స్టార్ స్టార్మీ డేనియల్స్ తో గతంలో సన్నిహితంగా గడిపారని, అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో ఆమె నోరు విప్పకుండా డబ్బు చెల్లించారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసును హష్ మనీ పేరుతో వ్యవహరిస్తున్నారు. ఎన్నికల ప్రచారం కోసం సేకరించిన విరాళాల నుంచి స్టార్మీ డేనియల్స్ కు సొమ్ము చెల్లించారని, ఈ విషయం బయటపడకుండా రికార్డులను తారుమారు చేశారని ట్రంప్ అభియోగాలు ఎదుర్కొన్నారు. బిజినెస్ వ్యవహారాలకు సంబంధించిన రికార్డుల్లో అవకతవకలకు పాల్పడ్డారని, అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చారని ట్రంప్ పై అభియోగాలు నమోదయ్యాయి. విచారణలో ట్రంప్ పై అభియోగాలన్నీ నిజమేనని ప్రాసిక్యూషన్ నిరూపించింది. స్టార్మీ డేనియల్ ను కోర్టులో హాజరుపరిచి సాక్ష్యం ఇప్పించింది. ప్రాసిక్యూషన్ వాదనలతో ఏకీభవించిన న్యూయార్క్ జ్యూరీ.. ట్రంప్ ను దోషిగా నిర్ధారించింది.

## ఆకట్టుకున్న జిరాఫీ సీజన్ 6 ఎగ్జిబిషన్

హైదరాబాద్ పెన్ పవర్:: హైదరాబాద్ లోని ఫ్యాషన్ జిరాఫీ సీజన్ 6 ఎడిషన్ పేరుతో మహిళల్ని కట్టిపడేసే డిజైన్లు కొలువు తీరనున్నాయి. దీపావళి పండుగ సందర్భంగా బంజారాహిల్స్ లోని లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ ను నిర్వాహకురాలు బ స్నేహ పోలప్రగడ, మరియు స్నిగ్ధ పోలప్రగడ, సామ్ మానస రెడ్డి, కలిసి ప్రారంభించారు. రెండు రోజులపాటు కొనసాగే ఈ ఎగ్జిబిషన్ లో గుజరాత్, సూరత్, ముంబై, హైదరాబాద్, అహ్మదాబాద్, కోల్కతా, చెన్నై మరియు బెంగళూరు వంటి దేశంలోని ఉన్న వివిధ ప్రాంతాల నుండి సుమారు 100 మంది డిజైనర్లు విస్తృత శ్రేణి ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ప్రదర్శనలో హ్యాండ్లూమ్ పట్టు సారీస్, డిజైనర్ జ్యువెలరీ, ఫుట్వేర్, లైఫ్ స్టైల్ యాక్సెసరీస్ వివిధ రకాల అందించడమే లక్ష్యంగా సేకరణలను కొనుగోలు చేయడానికి ప్రజలు ఈ ఎక్స్పోలో విచ్చేయవచ్చు అని నిర్వాహకురాలు తెలిపారు.

## బ్లాస్ట్ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఐలయ్య

భువనగిరి పెన్ పవర్: కందుకూరులో ని ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ బ్లాస్ట్ జరిగిన ప్రాంతాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శనివారం పరిశీలించారు. జరిగిన ప్రమాదం పై సమాచారం సేకరించారు. జరిగిన సంఘటనపై దర్యాప్తు చేసి, యాజమాన్యంపై చర్యలు చేపడతామని, యజమాన్యం సరైన సెక్యూరిటీ సిస్టం ఏర్పాటు చేయకపోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయి.. యాజమాన్యం ధనార్జన పైనే దృష్టి సారించి కార్మికుల సేఫ్టీ పైన అజాగ్రత్త వహిస్తున్నదని అన్నారు.
యజమాన్యం తో చర్చించి కార్మికుల సేఫ్టీ సిస్టం ని ఏర్పాటు చేస్తానని అన్నారు.


## మోంగినిస్ బేకరిలో అధికారులు తనిఖీలు బొద్దింకలు, ఎలుకల గుర్తింపు

హైదరాబాద్ పెన్ పవర్:మచ్చ బొల్లారం మోంగినిస్ బేకరి లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలుజరిపారు. బొద్దింకలు, ఎలుకల మధ్య కేక్ ల తయారీని గుర్తించారు. కాలం చెల్లిన ఆహార పదార్థాలు వాడుతున్నట్లు గుర్తించారు. ఎక్స్ పైర్ అయిన కోకోనట్ పౌడర్, కేసర్ సిరప్, వెనీలా ఫ్లేవర్ సిరప్, పైన్ యాపిల్ సిరప్ లు సీజ్ చేసారు. అపరిశుభ్రంగా ఉన్న ఫ్రిడ్జ్ లు, ప్లాస్టిక్ డ్రమ్స్ లో కేక్ ల తయారీ నడుస్తోంది. బేకరి కి నోటీసులు జారీ చేసారు. .

## ఆత్మవిశ్వాసం ఉంటే ఏదైనా సాధించవచ్చు

హైదరాబాద్ పెన్ పవర్: ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం సందర్భంగా స్థానిక మండల పరిషత్ ఆవరణలోని భవిత దివ్యాంగుల పాఠశాలలో అంధుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా ఐ.యి.రీసోర్స్ పర్సన్ మారం.అజిత్ కుమార్ మాట్లాడుతూ, మానసిక సామర్థ్యానికి వైకల్యం అడ్డుకాదని, ఆత్మ విశ్వాసం ఉంటే ఏదైనా సాధించవచ్చని,అంధుడై అంధుల కోసం ప్రస్తుతం ఉన్న కంప్యూటర్ పరిజ్ఞానానికి అనుగుణంగా బ్రెయిలీ లిపిని రూపొందించిన ఘనుడు లూయిస్ బ్రెయిలీ అని అన్నారు. భారత దేశం ఆయన గౌరవార్థం రెండు రూపాయల నాణేలను, అమెరికా డాలర్ నాణేలను విడుదల చేయడం అపూర్వం అన్నారు. రీసోర్స్ పర్సన్ హరి కుమార్ మాట్లాడుతూ, ఈ ప్రపంచంలోని అంధులందరికి తన బ్రెయిలీ లిపితో అక్షర జ్ఞానాన్ని ప్రసాదించి, వారిలో ఎంతోమందిని శాస్త్రవేత్తలుగా, సంగీత కళాకారులుగ, పత్రికాధిపతులుగా, చిత్రకారులుగా ఇలా అనేక రంగాల్లో అగ్రభాగాన నిలిచేట్లు చేశారన్నారు. తదుపరి ర్యాలీ నిర్వహించి, పిల్లలకు బిస్కెట్లు, లడ్డు,బూందీలు పంచారు. ఈకార్యక్రమంలో మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## గేమ్ ఛేంజర్ బెనిఫిట్ షో, టికెట్ రేట్ల పెంపుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్




హైదరాబాద్ పెన్ పవర్: గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తెరకెక్కిన గేమ్ ఛేంజర్ సినిమాకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. గేమ్ ఛేంజర్ సినిమా బెనిఫిట్ షోస్, టికెట్ రేట్ల పెంపునకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఈ మేరకు ప్రభుత్వం జీవో జారీ చేసింది. సినిమా విడుదల రోజు 6 షోలకు అనుమతి ఇచ్చిన ప్రభుత్వం.. తర్వాతి రోజు (జనవరి 11) నుంచి జనవరి 23వ తేదీ వరకు 5 షోలకు పర్మిషన్ ఇచ్చింది. బెనిఫిట్ షోకు టికెట్ రేట్‌ను రూ.600 పెంచుకునేందుకు వెసులుబాటు కల్పించింది. మల్టీప్లెక్స్‌ల్లో టికెట్ ధరకు అదనంగా 175 రూపాయలు పెంపు, సింగిల్ స్క్రీన్స్‌లో టికెట్ రేట్‌కు అదనంగా 135 రూపాయలు పెంచుకునేందుకు అవకాశం ఇచ్చింది.

పుష్ప 2 సినిమా ఎఫెక్ట్ తో తెలంగాణలో బెనిఫిట్ షోస్, టికెట్ రేట్ల పెంపునకు అవకాశం లేకుండా పోయిన విషయం తెలిసిందే. ప్రముఖ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో రామ్ చరణ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన గేమ్ ఛేంజర్ సినిమా సంక్రాంతి సందర్భంగా 2025, జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్, సాంగ్స్ సినిమాపై భారీ అంచనాలు నెలకొల్పాయి. దీంతో గేమ్ ఛేంజర్ కోసం చెర్రీ, మెగా అభిమానులు ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు.

## అర్హులైన ప్రతి రైతుకు 2 లక్షల రుణమాఫీ చేశాం

హైదరాబాద్ పెన్ పవర్:నల్గొండ జిల్లా, శాలి గౌరారం వ్యవసాయ మార్కెట్ నూతన పాలక వర్గం ప్రమాణ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ముఖ్య అతిథిగా హాజరైయారు.స ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత పది ఏళ్ల పాలనను,సంవత్సరం ప్రజాపాలనను పోల్చే చూసుకోవాలని కార్యకర్తలకు తెలిపారు. మిగులు బడ్జెట్ తో ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన 7 లక్షలు అప్పు చేశారు. చిత్తశుద్ధితో పాలన చేసి,సరైన పద్ధతిలో ఖర్చు పెట్టింటే బంగారు తెలంగాణ సాధ్యం అయేది. నిరుద్యోగ సమస్యల ఉండేది కాదు. చేసిన అభివృద్ధి పనులను మనం విస్తృతంగా ప్రచారం చేయాలి. మరో 90 రోజులలో స్థానిక ఎన్నికలు జరుగతాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని కార్యకర్తలకు నాయకులకు సూచించారు. మనస్పర్థలు లేకుండా కష్టపడి సమన్వయ గా పనిచేయాలి. మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఈ రోజు నియోజకవర్గం లో తిరిగే పరిస్థితి లేదు. నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లకు ఈ సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహ ఖంఊూ చైర్మన్ మురళి, డైరెక్టర్లు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేగవంతంగా పాస్‌పోర్టుల జారీ: ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి స్నేహజ



హైదరాబాద్ పెన్ పవర్:రాబోయే రోజుల్లో మరింత వేగవంతంగా పాస్ పోర్టులు జారీ చేస్తామని హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం (ఆర్పీవో) పాస్‌పోర్టు అధికారిణి స్నేహజ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. పాస్‌పోర్టుల అపాయింట్‌మెంట్ విషయంలో హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం అరుదైన మైలురాయిని చేరుకుందని తెలిపారు. 2023 సంవత్సరంలో అపాయింట్‌మెంట్ కోసం 22 రోజులు పట్టేదని, పోలీస్, తపాలా శాఖల సహకారంతో 2024లో 6 – 8 రోజులకు కుదించినట్లు తెలిపారు. ఆర్పీవో హైదరాబాద్ పరిధిలో రాష్ట్ర వ్యాప్తంగా 5 పాస్‌పోర్టు సేవా కేంద్రాలు (పీఎస్‌కే), 14 పోస్ట్ ఆఫీస్ పాస్‌పోర్టు సేవా కేంద్రాలు (పీవోపీఎస్‌కే) పని చేస్తున్నాయని, వీటి ద్వారా గత ఏడాది ప్రతి రోజు సగటున 4,200 దరఖాస్తులను పరిశీలించామని చెప్పారు. పాస్‌పోర్టుల జారీ, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ సేవలతో కలిపి 9.02 లక్షల దరఖాస్తులను పరిష్కరించామని తెలిపారు. నిజామాబాద్ లో సాధారణ అపాయింట్‌మెంట్‌లను మరుసటి పని దినంలో, పీవోపీఎస్‌కేలో వారం రోజుల్లో అందుబాటులోకి తీసుకొచ్చామని వెల్లడించారు. వరంగల్లులో అత్యధికంగా రోజుకు 130కిపైగా, మిగతా కేంద్రాల్లో 90 చొప్పున దరఖాస్తులు వస్తున్నాయని చెప్పారు. తత్కాల్ పాస్ పోర్టులు 1 %-% 3 పని దినాల్లోనే జారీ చేస్తున్నామని వెల్లడించారు. సాధారణ పాస్ పోస్టులన్నీ పోలీసు ధ్రువీకరణ సమయం

మినహా 5 %-% 7 పని దినాల్లో జారీ అవుతున్నాయని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ లో ప్రతి గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించామని దీని వల్ల గత ఏడాది 30వేల మందికి పైగా నేరుగా సమస్యలు చెప్పుకున్నారని తెలిపారు. మెయిల్స్ ద్వారా వచ్చిన పది వేలకుపైగా ఫిర్యాదులను పరిష్కరించామని చెప్పారు.

సంచార పాస్‌పోర్టు సేవల కోసం ప్రత్యేక వ్యాన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఉత్తమ పనితీరు కొనసాగిస్తామని ఆమె వివరించారు. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం హైదరాబాద్ ఆర్పీవోలో అటెస్టేషన్, అపోస్టిల్ సౌకర్యం అందుబాటులో ఉందని తెలిపారు.

# చంద్రబాబును ఆదర్శంగా తీసుకుంటానని రేవంత్ రెడ్డి ఆరోజు చెప్పారు

- చంద్రబాబు ఏపీపీఎస్సీ ద్వారా జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేశారన్న బీఆర్ఎస్ నేత
- రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్‌ను ఎప్పుడు విడుదల చేస్తారని ప్రశ్న
- 2025 క్యాలెండర్ ప్రస్తుతానికి ఖాళీగా ఉందని ఎద్దేవా



హైదరాబాద్ పెన్ పవర్: ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో తాను తన రాజకీయ గురువు చంద్రబాబును ఆదర్శంగా తీసుకొని పాలన చేస్తానని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతిజ్ఞ చేశారని, కానీ ముఖ్యమంత్రి ఆ విషయం మరిచినట్లున్నారని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి అన్నారు. ఈ రోజు మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ఏపీపీఎస్సీ ద్వారా జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేశారని, ఇక రేవంత్ రెడ్డి ఎప్పుడు విడుదల చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు.పక్క రాష్ట్రంలో తేదీలతో సహా జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించారన్నారు. 2024 క్యాలెండర్ పూర్తయిందని... కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జాబ్ క్యాలెండర్ మాత్రం పూర్తి కాలేదన్నారు. 2024 క్యాలెండర్ ప్రకారం జనవరిలో సంక్రాంతి, ఫిబ్రవరిలో మహాశివరాత్రి, మార్చిలో హోలీ, ఏప్రిల్‌లో ఉగాది, జూలైలో మొహర్రం, ఆగస్ట్‌లో రాఖీ, సెప్టెంబర్‌లో వినాయక చవితి, అక్టోబర్‌లో దసరా, నవంబర్‌లో దీపావళి, డిసెంబర్‌లో క్రిస్మస్ వచ్చిందని ఎద్దేవా చేశారు. కానీ, ఈ రాష్ట్రంలోని యువతకు మాత్రం ఉద్యోగాలు రాలేదన్నారు. పండుగలు, పబ్బాలు, పంచాంగాలతో గత ఏడాది క్యాలెండర్ నిండిపోయిందని... 2025 క్యాలెండర్ మాత్రం ప్రస్తుతానికి ఖాళీగా ఉందన్నారు. అంటే ఈ ఏడాది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం, టీజీపీఎస్సీ కలిసి జాబ్ క్యాలెండర్ అని పండుగలు, పబ్బాలే ఇస్తారేమోనని చురక అంటించారు. అధికారంలోకి వచ్చామని కాంగ్రెస్ పండుగ చేసుకుంటోందని, కానీ నిరుద్యోగ యువతకు మాత్రం ఎండ్‌గా మారిందన్నారు. అధికారంలోకి వచ్చాక 50 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు రేవంత్ ప్రభుత్వం డబ్బా కొట్టుకుంటోందని, కానీ నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఉద్యోగాలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. మంది పెళ్లిళ్లకు మంగళహారతి పట్టడంలో రేవంత్ రెడ్డి ముందుంటారన్నారు. కనీసం 2025లోనైనా జాబ్ క్యాలెండర్‌లో పండుగలతో పాటు కొన్ని ఉద్యోగాలు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. కొత్త క్యాలెండర్ రాగానే యూపీఎస్సీ తన జాబ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిందన్నారు. యూపీఎస్సీ, తమిళనాడు, బీహార్ రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఇచ్చే జాబ్ క్యాలెండర్‌లో తేదీలతో సహా ఉంటాయన్నారు. తెలంగాణలో ప్రభుత్వం ప్రకటించిన క్యాలెండర్... జాబ్ లెస్ క్యాలెండర్‌గా ఉందని ఎద్దేవా చేశారు.